తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 58 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: తెలంగాణ శనివారం 28-09-2023 వెల: 5/రూ -



## పెట్రోలియం , సహజ వాయువు పై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా పుట్టా మహేష్ కుమార్ నియామకం

**న్యూఢిల్లీ / ఏలూరు, సెప్టెంబర్ 27, 2024 :** పెట్రోలియం మరియు సహజ వాయువు పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఏలూరుకు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ ప్రకటన జిల్లా అంతటా హర్షాతిరేకాలు కలిగించింది, ప్రజలు ఈ యువ మరియు డైనమిక్ నాయకుడి ఎంపికపై సంబరాలు చేసుకున్నారు.పార్లమెంటు సభ్యునిగా, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కమిటీకి విలువైన అనుభవాన్ని మరియు నైపుణ్యాన్ని తెస్తున్నారు. రాజకీయ నాయకుడిగా అతని అనుభవం నిస్సందేహంగా పెట్రోలియం మరియు సహజ వాయువుకు సంబంధించిన విషయాలపై సమాచారంతో మంచి నిర్ణయాలు తీసుకోవడానికి దోహదం చేస్తాయి.పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ దేశం యొక్క ఇంధన రంగాన్ని పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, అభివృద్ధి మరియు జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. యువ నాయకులకు సాధికారత కల్పించడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియామకం ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుంది. ఈ నియామకం పెట్రోలియం మరియు సహజవాయువు రంగంలో పురోగతిని పెంచుతూ కమిటీకి తాజా దృక్కోణాలు మరియు వినూత్న ఆలోచనలను తీసుకువస్తుందని ప్రజలు భావిస్తున్నారు.పెట్రోలియం మరియు సహజవాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి, పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యాటక ప్రాంతాలుగా

# తీర్చి దిద్దుతాం

### మూసీ పరీవాహకంలోని చారిత్రక భవనాలపై సీఎం రేవంత్

### హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే ప్రతి కట్టడాన్ని పరిరక్షిస్తామని వెల్లడి



2లో

హైదరాబాద్: మూసీనది పరీవాహక ప్రాంతంలో చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకురావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళుతోందని తెలిపారు. హైదరాబాద్‌లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ)తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసనమండలి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీహాలుకు చారిత్రక ప్రాధాన్యం ఉందని, ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్‌లో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందన్నారు. జూబ్లీహాలును కూడా దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు.

# మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

### ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు... 15 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు



- కుమారుడు హర్షరెడ్డికి చెందిన 'రాఘవ గ్రూప్' ఆఫీసుల్లోనూ తనిఖీలు
- రాష్ట్ర పోలీసులకు సమాచారమివ్వని ఈడీ
- హర్షరెడ్డి లగ్జరీ వాచీలపై కస్టమ్స్ కేసు
- రూ.7 కోట్ల విలువైన 7 వాచీలు!
- మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు
- పలు పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం
- సోదాలు జరుగుతున్నా యథావిధిగా విధులకు మంత్రి పొంగులేటి హాజరు

హైదరాబాద్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లు, వ్యాపార సంస్థలకు చెందిన కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బృందాలు సోదా లు జరిపాయి. ఢిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికారుల ప్రత్యేక బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నట్టు తెలిసింది. శుక్రవారం ఉదయం 5:30 గంటల నుంచి జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి ఇంటితో పాటు కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లు, పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయాల్లోనూ సోదాలు కొనసాగాయి.

2లో



## సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

- అయినా నీ దుర్మార్గ రాజకీయం కోసం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అపవిత్రం చేశావ్
- రిజెక్ట్ చేసిన ట్యాంకర్లలోని కల్తీ నెయ్యిని అసలు వాడలేదని ప్రభుత్వానికిచ్చిన నివేదికలోనూ చాలా స్పష్టంగా ఉంది
- అన్నీ తెలిసినా.. జరగని విషయం జరిగినట్లుగా.. కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా అబద్ధాలు చెబుతున్నావ్
- తిరుమల పవిత్రతను, ప్రసాదాన్ని నీ రాజకీయం కోసం అపవిత్రం చేశావ్
- నా తిరుమల పర్యటనకు అనుమతి లేదని నోటీసులిస్తావ్.. మళ్లీ అదేమీలేదని బుకాయిస్తావ్
- నా పర్యటనను అడ్డుకోవటానికి పక్క రాష్ట్రాల నుంచి బీజేపీ వాళ్లను రప్పిస్తావ్
- ఇలాంటి రాక్షస రాజ్యాన్ని రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనూ చూడలేదు
- సీఎంలుగా నేను, మా నాన్న పదేళ్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించాం

2లో

## ముడా స్కామ్‌లో ఏ1గా సిద్ధరామయ్య

### ఏ2గా ఆయన భార్య పార్వతి ..లోకాయుక్త పోలీసుల ఎఫ్ఐఆర్


### సీబీఐ విచారణ కోసం హైకోర్టుకు ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ



బెంగళూరు, సెప్టెంబర్ 27: ముడా స్కామ్‌లో కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై కేసు నమోదైంది. ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు లోకాయుక్త పోలీసులు శుక్రవారం మైసూరులో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో సిద్ధరామయ్యను ఏ1గా, ఆయన భార్య బీఎం పార్వతిని ఏ2గా, బావమరిది మల్లికార్జున స్వామిని ఏ3గా, దేవరాజును ఏ4గా పేర్కొన్నది. దేవరాజు వద్ద నుంచే మల్లికార్జున స్వామి భూమిని కొని పార్వతికి బహుమతిగా ఇచ్చాడని చెప్తున్నారు.

## నా ఆటోను కాల్చేశారు గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు

శంభాజీనగర్:కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత రాజకీయాలన్నీ పవర్ పాలిటిక్సేనని తేల్చేశారు.రాజకీయాలు పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.





## లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి

- లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి
- సీజేఐకి షర్మిల లేఖ అధికార, ప్రతిపక్ష పార్టీల శైలి మత
- ఘర్షణలకు ఆజ్యం పోసేలా ఉందని మండిపాటు

## మూసీ నిర్వాసితులను ఆదుకుంటాం

ప్రతి నిర్వాసిత కుటుంబానికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే బఫర్ జోన్‌లో నిర్మాణాల సర్వే, మార్కింగ్ ప్రక్రియ చేపడతామని దాన కిశోర్ తెలిపారు. వారికి పునరావాస చట్టం ప్రకారం.. పరిహారం, ప్రయోజనాలు అందిస్తామని, ఆ తర్వాతే నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. నిర్వాసిత కుటుంబాల్లోని విద్యార్థుల చదువు దెబ్బతినకుండా.. వారిని తరలించిన ప్రాంతంలోని పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారిని గురుకులాల్లో కూడా చేర్పిస్తామన్నారు. మూసీ పునరావాస ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఉన్నతాధికారులతో హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ సోదాలు

ఏకకాలంలో మొత్తం 15 ఈడీ అధికారుల బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. విదేశాల నుంచి ఖరీదైన వాచీల కొనుగోలుకు సంబంధించిన ఆరోపణలపై ఈ ఏడాది మార్చి 28న చెన్నై కస్టమ్స్ అధికారులు హర్షరెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కస్టమ్స్, డీఆర్ఐ కేసుల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు దర్యాప్తులో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాల రక్షణలో సోదాలు కొనసాగాయి. పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహా పొంగులేటి కుటుంబ సభ్యులకు చెందిన సంస్థల ఆర్థికలావాదేవీలపైన ఆరా తీసినట్టు సమాచారం. కేసు వివరాలివీ..: హాంగ్‌కాంగ్‌లో నివాసముండే మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్ ఈ ఏడాది ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి చెన్నైకి వచ్చాడు. అతని వద్ద కస్టమ్స్ అధికారులు విదేశాలకు చెందిన రెండు లగ్జరీ వాచ్‌లు స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ ఫహెర్దీన్ ముబీన్‌ను కస్టమ్స్ అధికారులు విచారించగా, మధ్యవర్తి నవీన్‌కుమార్ పేరు వెల్లడించాడు. ఈ క్రమంలో నవీన్‌కుమార్ ద్వారా పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి ముబీన్ నుంచి దాదాపు రూ.7 కోట్లు విలువ చేసే ఏడు లగ్జరీ వాచ్‌లను కొనుగోలు చేసినట్టు ఆరోపణలున్నాయి. దీనిపై సమాధానం ఇవ్వాలని కస్టమ్స్ అధికారులు గతంలో నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో రూ.100 కోట్ల విలువైన లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. దీంతోమనీలాండరింగ్ కోణంలో తనిఖీలు కొనసాగుతున్నాయి.

**ఈడీ దాడులను ఖండించిన మంత్రి సీతక్క**

ఈడీ దాడులను మంత్రి సీతక్క ఖండించారు. 'ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది. ఈడీ, సీబీఐలను పచ్చిగా దుర్వినియోగం చేస్తోంది. తమకు అనుకూలంగా రాజ్యాంగ విరుద్ధంగా దర్యాప్తు సంస్థలను వాడుకుంటోంది' అని సీతక్క ఒక ప్రకటనలో మండిపడ్డారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటిపై ఈడీ అధికారులకు సోదాలకు కారణం బీజేపీ కుట్రలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తెలిపారు.

## ముడా స్కామ్‌లో ఏ1గా సిద్ధరామయ్య

తక్కువ విలువ కలిగిన ఈ భూమిని అభివృద్ధి పనుల కోసం మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) సేకరించి, పరిహారంగా పార్వతికి ఖరీదైన 14 స్థలాలను కేటాయించిందనే ఆరోపణలు ఉన్నాయి. స్నేహమయి కృష్ణ అనే సమాచార హక్కు చట్టం కార్యకర్త సిద్ధరామయ్యపై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సిద్ధరామయ్యపై విచారణ చేసేందుకు గవర్నర్ అనుమతించగా, ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టు సైతం విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేసింది. దీంతో ప్రజా ప్రతినిధుల కేసులు విచారించే ప్రత్యేక కోర్టు సిద్ధరామయ్యపై కేసు నమోదు చేయాలని లోకాయుక్త పోలీసులను బుధవారం ఆదేశించింది. సిద్ధరామయ్యపై సీబీఐ ద్వారా విచారణకు ఆదేశించాలని కోరుతూ ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానున్నది. లోకాయుక్త విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉంటుందని అనుకోవడం లేదని, సీబీఐ ద్వారానే విచారణ జరిపించాలని కోర్టును కోరారు.

**ప్రొఫెషనల్ దొంగగా కాంగ్రెస్ తీరు: బీజేపీ**

సీబీఐకి సాధారణ సమ్మతిని ఉపసంహరించుకుంటూ సిద్ధరామయ్య మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. ఇది ముడా స్కామ్‌లో సీబీఐ విచారణ నుంచి తప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నమని బీజేపీ అధికార ప్రతినిధి షెహ్‌జాద్ పూనావాలా పేర్కొన్నారు. చట్టం నుంచి తప్పించుకునేందుకు ఒక కరుడుగట్టిన దొంగ ఎలాంటి ప్రయత్నం చేస్తాడో కాంగ్రెస్ కూడా అదే చేసిందని విమర్శించారు. ప్రొఫెషనల్ దొంగగా, రాజకీయ పార్టీగా కాంగ్రెస్ స్పందించిందని పేర్కొన్నారు.

## లడ్డూ వివాదాన్ని 'సుప్రీం' సుమోటోగా విచారణకు స్వీకరించాలి

అమరావతి: 'తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కల్తీ జరిగిందంటూ వస్తోన్న ఆరోపణలపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలి. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ కోసం వేసిన సిట్ తన ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేసేలా సుప్రీం కోర్టు ఆదేశించాలి' అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆమె శుక్రవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. తిరుమల లడ్డూ వివాదాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి దర్యాప్తు చేయాలని ఆమె తన లేఖలో కోరారు. దీనిపై షర్మిల మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో మత ఘర్షణలకు ఆజ్యం పోసేలా అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. దీక్షలు, ప్రమాణాలు కాదు... నిజం కావాలి. డిక్లరేషన్ నిబంధనలు అందరికీ వర్తిస్తాయి. రాష్ట్రంలో అసలు పాలన జరుగుతోందా? సీఎం చంద్రబాబు శాంతి హోమాలు చేస్తుంటే.. పవన్ దీక్షలు చేస్తున్నారు. జగన్ ప్రక్షాళన పూజలంటూ రాజకీయాలు చేస్తున్నారు. మార్కెట్‌లో ఆవు నెయ్యి రూ.700 నుంచి రూ.1,000 మధ్య కనిష్ఠ ధరకు దొరుకుతోంది. అదే నెయ్యి రూ.310కి ఇస్తామంటే... అది కల్తీది అన్న కామన్ సెన్స్ జగన్‌కు లేదా? లడ్డూలో కల్తీ జరిగిందని తెలుసు. జంతువుల ఆయిల్ కలిపారని కూడా తెలుసు. ఎన్‌డీడీబీ రిపోర్టు కూడా సాక్ష్యంగా ఉంది. అన్ని ఆధారాలున్నా చర్యలెందుకు లేవు? మత ఘర్షణలు జరగాలని రహస్య ఎజెండాతో పవన్ మాట్లాడుతున్నారు. బీజేపీ డైరెక్షన్‌లో పవన్, ప్రధాని మోదీ డైరెక్షన్‌లో చంద్రబాబు నడుస్తున్నారు. గతంలో తిరుమల దర్శనానికి వచ్చిన మోదీ 120 కోట్ల మంది భారతీయులకు మంచి జరగాలని మొక్కుకున్నామన్నారు.

# పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దుతాం




ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. హైకోర్టు భవనం, హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి కట్టడాలను కూడా పరిరక్షిస్తామని, ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయిప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**పురాతన మెట్ల బావులను దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు**

- నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. ఈ మేరకు సీఎం రేవంత్‌కు వారు ఒప్పందపత్రాలు అందజేశారు.
- ఉస్మానియా యూనివర్సిటీలోని మహలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది.
- సాయిలైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది.
- భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్ధరించనున్నది.
- అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డెయిరీ, ఫలక్‌నుమా బావిని ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించనుంది.

## నా ఆటోను కాల్చేశారు గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు

ఛత్రపతి శంభాజీనగర్‌లో శుక్రవారం(సెప్టెంబర్27) జరిగిన రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిసన్‌రావ్ బగాడే సన్మాన కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పనిచేసిన సమయంలో ఎన్నో సమస్యలొచ్చాయన్నారు. పార్టీ కార్యకర్తగా 20 ఏళ్లు విదర్భలో పనిచేసినట్లు చెప్పారు. ఆ రోజుల్లో తాము నిర్వహించే ర్యాలీలపై ప్రజలు రాళ్లు వేసేవారని గడ్కరీ గుర్తుచేసుకున్నారు. ఎమర్జెన్సీ తర్వాతి రోజుల్లో తాను ప్రసంగాలు చేయడానికి వాడే ఆటోను కొందరు తగలబెట్టారని చెప్పారు. ఇప్పుడు తనకు వచ్చిన గుర్తింపు తనది కాదని, హరిభౌకిసన్‌రావ్ బగాడే లాంటి వాళ్ల కారణంగా వచ్చిందేనన్నారు. కాగా, తనకు ప్రధానమంత్రి పదవి ఆఫర్ వచ్చిందని ఇటీవలే గడ్కరీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.





## మాది నిర్మాణం.. కాంగ్రెస్‌ది విధ్వంసం: కేటీఆర్

హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించిందనే వాస్తవాన్ని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మూసీ నది పునరుద్ధరణలో ఇళ్లు కోల్పోతున్న వారికి.. డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమే దీనికి నిదర్శనమన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంపై ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ చేసిన విష ప్రచారం, అబద్ధాలకు తాజా ఉత్తర్వులే సాక్ష్యమని 'ఎక్స్'వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. 'మేము నిర్మిస్తే.. మీరు కూల్చేస్తున్నారు. మాది నిర్మాణం.. మీది విధ్వంసం. లక్షల నిర్మాణాలు మావి.. లక్షల కూల్చివేతలు మీవి. డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టలేదని ఇన్నాళ్లూ ప్రజలను మభ్యపెట్టారు. మరి లక్ష ఇళ్లు రాత్రికి రాత్రే ఎక్కడి నుంచి పుట్టుకొచ్చాయి. మీ జూటా మాటలు, కుట్రలు, మెదడు తక్కువ పనుల ద్వారా జరుగుతున్న నష్టాన్ని నివారించేందుకు నేడు కేసీఆర్ పాలనలో జరిగిన నిర్మాణాలే దిక్కయ్యాయి'.. అని కేటీఆర్ మండిపడ్డారు.

# సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూల తయారీలో కల్తీ నెయ్యిని అసలు వాడనేలేదని టీటీడీ ఈవో అత్యంత స్పష్టంగా చెప్పినా సీఎం చంద్రుబాబు రాజకీయం చేస్తూనే ఉన్నారని.. ఆయన చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని ఒక్కొక్కటిగా రుజువు అవుతూ కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. ఆ నాలుగు నెయ్యి ట్యాంకర్లను రిజెక్ట్ చేసి సరఫరాదారులకు షోకాజ్ నోటీస్ ఇచ్చామని.. వాటిలో వనస్పతి ఆయిల్ కలిపినట్లు తేలిందని చాలా క్రిస్టల్ క్లియర్‌గా జూలై 23న, సెప్టెంబర్ 20న ఈవో రెండుసార్లు ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పినా నీ నీచ రాజకీయం కోసం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసిందంటూ స్వామివారిని అపవిత్రం చేశావ్.. అంటూ చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. రిజెక్ట్ చేసిన ట్యాంకర్లలోని కల్తీ నెయ్యిని అసలు వాడలేదని ప్రభుత్వానికిచ్చిన నివేదికలోనూ చాలా స్పష్టంగా ఉందన్నారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీశారని చంద్రబాబుపై ధ్వజమెత్తారు. శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని సాక్ష్యాధారాలతో కడిగి పారేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే... 'తిరుమలకు సరఫరా చేసే నెయ్యికి సంబంధించి రొబస్ట్ (పకడ్బందీ) విధానం ఉంటుంది. నెయ్యి సరఫరాదారులు ప్రతి ట్యాంకర్‌కు ఎన్ఏబీఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిబ్రేషన్ ల్యాబరేటరీస్) సర్టిఫై చేసిన క్వాలిటీ సర్టిఫికెట్ తేవాలి. అలా వచ్చిన నెయ్యిని కూడా ప్రతి ట్యాంకర్ నుంచి శాంపిల్ తీసి మూడు టెస్టులు చేస్తారు. అవన్నీ పాస్ అయితేనే ట్యాంకర్‌ను ముందుకు పంపుతారు. ఒక్క టెస్టు ఫెయిల్ అయినా ట్యాంకర్‌ను తిరిగి వెనక్కి పంపిస్తారు. 2014%-%19 మధ్యచంద్రుబాబు హయాంలో 14 నుంచి 15 ట్యాంకర్లు అలా వెనక్కి వెళ్లాయి. మా ప్రభుత్వ హయాంలో కూడా 18 ట్యాంకర్లు వెనక్కు పంపారు. అంటే ఎవరూ తప్పు చేయలేని విధంగా అక్కడ రొబస్ట్ విధానం ఉంది. ఏ సరుకులైనా సరే క్వాలిటీ టెస్టులో ఫెయిల్ అయితే వెనక్కు పంపిస్తారు' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. 'తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని ఎవరైతే అబద్ధాలతో అవమానించి అగౌరవపర్చాడో.. లడ్డూపై దుష్ప్రచారం చేశాడో.. ఆధారాలతో సహా కనిపిస్తోంది. చంద్రుబాబు చేసిన ఈ పాపం కడగబుడాలి. అది రాష్ట్ర ప్రజల మీదకు రావొద్దు. పాపం చేసిన చంద్రబాబు మీదే కట్టడి కావాలి. దాని కోసమే టాపిక్ డైవర్ట్ కాకూడదన్న ఉద్దేశంతో వెంకటేశ్వరుస్వామిని ప్రేమించే వ్యక్తిగా, గౌరవించే వ్యక్తిగా నా పర్యటనను వాయిదా వేసుకున్నా' అని పేర్కొన్నారు. అంటే అప్పటికే చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాతే నెయ్యి సరఫరా మొదలైంది. జూన్ 12, జూన్ 21, జూన్ 25, జూలై 4న వచ్చిన ట్యాంకర్లన్నీ టెస్టుల్లో పాస్ అయి ముందుకు కదిలాయి. వాటిని లడ్డూల తయారీలో వాడారు. ఆ తర్వాత జూలై 6న రెండు ట్యాంకర్లు, జూలై 12న మరో రెండు ట్యాంకర్లలో వచ్చిన నెయ్యి టీటీడీ టెస్టుల్లో ఫెయిల్ కావడంతో వెనక్కు పంపడానికి సిద్ధం చేశారు.

సాధారణంగా మరోసారి ఆ శాంపిళ్లను పరీక్షించేందుకు మైసూర్‌లోని సీఎఫ్‌టీఆర్ఐ (సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)కు పంపిస్తారు. కానీ ఇక్కడ మాత్రం గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్)కి పంపారు. ఇది టీటీడీ చరిత్రలో తొలిసారి. టీటీడీ పంపించిన శాంపిల్స్‌పై ఎన్‌డీడీబీ జూలై 23న రిపోర్ట్ పంపింది. నెయ్యిలో కల్తీ ఉందన్న విషయం చెప్పారు. దాంతో ఆ ట్యాంకర్లను వెనక్కు పంపించారు. అలా 4 ట్యాంకర్లను వెనక్కు పంపడంతో పాటు ఆ కంపెనీకి షోకాజ్ నోటీస్ కూడా ఇచ్చారు. మరి ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యి వాడకపోయినా.. ఆ నెయ్యిని వాడారని రెండు నెలల తర్వాత సెప్టెంబరు 18న చంద్రబాబు ఉద్దేశపూర్వకంగా ఎందుకు అన్నారు? (చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక నియుమించిన టీటీడీ ఈవో నెయ్యి నాణ్యత గురించి జూలై 23న ఏమన్నారో వీడియోను ప్రదర్శించారు). ఆ నాలుగు ట్యాంకర్లను రిజెక్ట్ చేశాం.

షోకాజ్ నోటీస్ ఇచ్చామని, వాటిలో వనస్పతి ఆయిల్ కలిపినట్లు తేలిందని చాలా క్రిస్టల్ క్లియర్‌గా ఈవో చెప్పినా... రెండు నెలల తర్వాత చంద్రబాబు సెప్టెంబరు 18న ఏ రకంగా అబద్ధాలు మాట్లాడారో చూడండి (ఆ వీడియో కూడా ప్రదర్శించి చూపారు). అన్నీ తెలిసినా.. నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారని.. లడ్డూలు తయారు చేశారని.. వాటిని భక్తులు తిన్నారని చంద్రబాబు అబద్ధాలు చెప్పారు.

**టీడీపీ ఆఫీస్‌లో కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్**

చంద్రబాబు సెప్టెంబరు 18న ఆరోపణలు చేస్తే ఆ మర్నాడే.. అంటే సెప్టెంబరు 19న తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్‌ను రిలీజ్ చేశారు. నిజానికి అది కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్. అయినా దాన్ని టీడీపీ ఆఫీస్‌లో రిలీజ్ చేశారు. ఆ వెంటనే మర్నాడు అంటే సెప్టెంబరు 20 టీటీడీ ఈవో మళ్లీ ఏం మాట్లాడారో చూద్దాం.. (ఆ వీడియోను ప్రదర్శించారు).

ట్యాంకర్లలో వచ్చిన నెయ్యిలో నాణ్యత లేదని తేలినందువల్ల ఆ నెయ్యిని వెనక్కి పంపామని, వాడలేదని చెప్పారు. అంతే కాకుండా సెప్టెంబరు 22న ఈవో స్వయంగా సంతకం చేసి ప్రభుత్వానికి ఒక నివేదిక కూడా ఇచ్చారు (అందులోని అంశాలు చదివి వినిపించారు). కల్తీ నెయ్యితో వచ్చిన ట్యాంకర్లను వెనక్కు పంపాం.. ఆ కంపెనీకి షోకాజ్ నోటీస్ కూడా ఇచ్చాం.. ఎన్‌డీడీబీ రిపోర్టు చాలా గోప్యమని అందులో ప్రస్తావించారు. మరి దాన్ని అంతకు ముందే టీడీపీ ఆఫీస్‌లో ఎలా రిలీజ్ చేశారు.



# మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

**ఆడబిడ్డలకు శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ కానుక**

**మైలారం ఆడపచులకు చీరల పంపిణీ**

**పురిటిగడ్డ మైలారంకు నేనేప్పుడూ సేవకుడినే**

**ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి సెప్టెంబర్ 27 (డైలీ రిపోర్ట్):** ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగకు పెద్దన్నలా మారి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మహిళలకు బతుకమ్మకానుకగా చీరలు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపర్తి మండలం మైలారంలో 700మంది మహిళలకు ఉచితంగా చీరలు అందించారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సృష్టికి మూలం అమ్మ..ఆడబిడ్డలంతా సంతోషంగా జరుపుకునే పండగ బతుకమ్మ..ఇలాంటి పండగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి ఆడబిడ్డల సంతోషంలో పాలుపంచుకోవడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లుగా తాను ఎంత ఎదిగినా..ఎన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించినా..నా పురిటిగడ్డ మైలారం కు ఎల్లప్పుడూ సేవకుడినేనని అన్నారు. కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోల సంపత్, సాయి కిరణ్ , మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు...

# మల్లెల విజయ్ కుటుంబానికి పిక్ సుడ్ డిఫాజిట్ బండ్ అందజేత

**గూడూరు సీఐ కె బాబురావు చేతుల మీదుగా అందజేత**



**గూడూరు,సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్)::** మండలంలోని గాంధీనగర్ కు చెందిన మల్లెల విజయ్ కొన్ని రోజుల క్రితం డెంగ్యూ జ్వరం తో మృతి చెందారు. మృతి చెందిన విజయ్ కుటుంబం లోని మొదటి పాప కు 1 లక్ష రూపాయలు, రెండవ కూతురుకు 70 వేల రూపాయలు సూకన్య సమృద్ధి పథకంలో సహాయార్థం వచ్చిన రూపాయలను విజయ్ ఇద్దరు కూతుర్ల పేరు మీద పిక్ సుడ్ డిఫాజిట్ చేయడం జరిగింది.ఇట్టి డిఫాజిట్ బాండ్లను గూడూరు సీఐ కె బాబురావు చేతులమీదుగా మల్లెల విజయ్ కుటుంబానికి శుక్రవారం నాడు అందించడం జరిగింది. విజయ్ కుటుంబానికి చేయూత నిచ్చిన ప్రతి ఒక్కరికి కుటుంబసభ్యులు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్బంగా గూడూరు సీఐ కె బాబురావు మాట్లాడుతూ మండలంలో ఆఫధలో ఉన్న కుటుంబానికి చేయూతనివ్వడానికి మానవత్వం తో ముందడుగు వేసి మేమున్నామంటూ ముందుండి నడిపిన ప్రతి ఒక్కరికి పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అభినందిస్తున్నానని గూడూరు సీఐ బాబురావు అన్నారు. మంచి పనికి పూనుకొన్న వారికీ మా పోలీస్ లా తరుపున అభినందనలు తెలిపారు. సీఐ వెంట కొత్తగూడ ఎస్సై పి. కుశకుమార్, గంగారం రవికుమార్, పోలీస్ సిబ్బంది,గ్రామ స్తులు చేవ్వ రాంచందర్,తదితరులు ఉన్నారు.

# ఏసీబీ వలలో కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి




**సంగారెడ్డి , అర్బన్ సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్):** గృహ అనుమతులకు ఆన్లైన్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసి ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మామా షకీల్. నివాస ధ్రువీకరణ పత్రం ఇవ్వడానికి ఆన్లైన్ చేయడానికి కార్యదర్శిని సంప్రదించగా 5000 వేలుడిమాండ్ చేశాడు .పని ఆలస్యం కావడంతో బాధితుడు ఆన్సర్ మరోసారి కలిశాడు చివరికి 5వేలు ఇస్తానని ఒప్పందం చేసుకున్నారు .ఈ విషయంని బాధితుడు కొన్ని రోజుల కిందట ఏసీబీ అధికారులకు తెలియజేశారు. కార్యదర్శి మహమ్మద్ షకీల్ డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.



# కొండకల్ మరియు మోకీల గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



శంకర్పల్లి :సెప్టెంబర్ 27:(డైలీ రిపోర్ట్):శంకర్పల్లి మండల పరిధి కొండకల్ మరియు మోకీల గ్రామాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ యల్లయ్య మరియు పంచాయతీ సభ్యులు అగ్రగామిగా పాల్గొన్నారు. వారు గ్రామంలోని దేవాలయాల పరిసరాలను శుభ్రం చేస్తూ, ప్రజల్లో శుభ్రత మరియు పర్యావరణం పై అవగాహన పెంచడానికి పాటుపడ్డారు.ఈ సందర్భంగా యల్లయ్య మాట్లాడుతూ, "గ్రామంలోని ప్రతి ఒక్కరు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇచ్చి, తమ వంతు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలతో కలిసి, కాపలాదారుల పట్ల కూడా స్వచ్ఛత బాధ్యతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సాధారణంగా ఉన్న ధృవీకృతమైన స్వచ్ఛత మార్గదర్శకాలను అనుసరించడం వల్ల గ్రామ పర్యావరణం మరింత మెరుగుపడనుంది అని అన్నారు .ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు , పంచాయతీ సభ్యులు ఉన్నారు

# ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్):** ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు.స్వాతంత్ర సమరయోధులు, తొలి తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ జయంతి సందర్బంగా సంగారెడ్డి లో గల ఆయన విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్బంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ,ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ స్వాతంత్ర ఉద్యమనికి తొలి తెలంగాణ ఉద్యమనికి, సహకార సంఘాల ఉద్యమల్లో కీలక పాత్ర పోషించారని అన్నారు.ఆయన సేవలకు గుర్తింపు గా భావి తరాలు గుర్తించే లా అయన స్పూర్తి కి చిహ్నంగా ఆయనకు భారత రత్న ప్రకటించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, తేజస యువత అధ్యక్షులు డి పాండు. ఫోరమ్ సహా కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.




# నేడు చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి..

**కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలి**

**ప్రచార జాత ప్రారంభం కే రాజయ్య**

**పటాన్ చెరువు, సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్):** సిఐటియు ఆధ్వర్యంలో పాశమైలారం లోని శుక్రవారం చలో కలెక్టరేట్ ప్రచార జాతను ప్రారంభించారు . ఈ సందర్భంగా సీ ఐ టీ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే కనీస వేతనాన్ని 26 వేల రూపాయల నిర్ణయించాలని ఆయన అన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత 9000 పెంచాను అమలు చేయాలని అని అన్నారు. కార్మికుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు విఫలమైన అని అన్నారు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున ధర్నాలు చేస్తున్నామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంత కుమార్ మహేశ్వర్ రెడ్డి జైపాల్ శ్రీకాంత్ సుధాకర్ మురళి ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల నేపంతో వ్యక్తి హత్య



**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 27 (డైలీ రిపోర్ట్):** ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో మంత్రాల నేపంతో వ్యక్తి హత్య ..గ్రామానికి చెందిన మల్లం యాకయ్య అనే వ్యక్తిని మంత్రాలు చేశాడనే అనుమానంతో కొట్టి చంపిన అదే గ్రామానికి చెందిన వ్యక్తి.నాకు మంత్రాలు చేశాడు కాబట్టి చంపాను గ్రామస్తులకు చెప్పడంతో.. చంపిన వ్యక్తిని తాళ్లతో కట్టేసి పోలీసులకు అప్పజెప్పిన గ్రామస్తులు...

# శంకర్పల్లిలో 2కె రన్ సక్సెస్ ఫుల్: మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి






**శంకర్పల్లి: సెప్టెంబర్ 27: (డైలీ రిపోర్ట్):** శంకర్పల్లి పట్టణంలో 2కె రన్ సక్సెస్ ఫుల్ అయిందని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలతో ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సిబ్బందికి అందించాలని సూచించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేయరాదని దానివలన అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని సూచించారు. వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

**అనంతగిరి,సెప్టెంబర్27,(డైలీ రిపోర్ట్):** అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణను గ్రామాల్లో చేపడుతున్నట్లు అనంతగిరి క్లస్టర్ ఏఈఓ మహేశ్వరి తెలిపారు.శుక్రవారం బొజ్జగూడెంతండా గ్రామంలో రుణమాఫీ కానీ రైతుల నుంచి వారు దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతుల వద్ద నుంచి కుటుంబ ధృవీకరణ పత్రాలు స్వీకరిస్తున్నామని వారు తెలిపారు.రైతులు అందుబాటులో ఉండి దరఖాస్తులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ధారావతు సైదులు,ధారావతు రాజు నాయక్,ధరావతు రామోజీ,బానోతు లచ్చిరాం నాయక్,ధారాతు రాము,ధరావతు బిక్షం,రైతులు పాల్గొన్నారు.



# రావిర్యాల వండర్ లా లో హైపవర్ , జి -పాల్ ను ప్రారంభించిన సినినటుడు అక్కినేని నాగచైతన్య







**మహేశ్వరం, సెప్టెంబర్ 27 (డైలీ రిపోర్ట్):**తుక్కు గూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల వండర్ లా లో హైపవర్ మరియు జి -పాల్ ను ప్రారంభించిన, సినినటుడు అక్కినేని నాగచైతన్య, అరుణ్ కె చిట్టీలపిల్లి మేనేజింగ్ డైరెక్టర్ జి -పాల్ ఒక్క ఎత్తయినా ప్రి పాల్ రైడ్, 40మీటర్ల ఎత్తు, వృత కార గుండ్రంగా చుట్టూ కూర్చోడానికి 12మంది రైడర్ లతో అధిక థ్రిల్ పంచుతూ పడిపోతునట్లుగా ఉంటుంది,అడ్రి నలిన్ ప్రేమికులకు మంచి అనుభూతిని అందిస్తుంది, హైపర్ వర్స్ :అత్యధినిక మోటావర్స్ 3డి థియేటర్ అనుభవాని అందిస్తుంది ఐదు నిమిషాల విక్షణం కోసం స్టేషన్కు 30 మందికి పైగా వసతి కల్పిస్తుంది డిస్ప్లే 360 సరౌండ్ సౌండ్ 270 డిగ్రీస్ మరియు షాడో డిజైన్ కలిగి ఉంటుంది, ఇది అద్భుతమైన త్రీడీ విజువల్ తో రీతిలో ఎగిరే దృశ్యాల్లోకి తీసుకొని వెళుతుంది. మోటావర్స్ ఫ్యూచరిస్టిక్ వండర్లా హాలిడేస్ ఈసందర్భంగా అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ వండర్లాను హైదరాబాదులో ప్రారంభించడం లో నేను గౌరవంగా భావిస్తున్నాను నా పని వ్యక్తిగత జీవితంలో కొత్త అనుభవాలను అన్వేషించడంలో వర్ధిల్లుతున్న వ్యక్తిగా ప్రధాన గ్లోబల్ ప్రధాన పార్కులతో సమానంగా భారతదేశానికి ప్రపంచ స్థాయి రైడ్లను వండర్లా ఆపరేటర్ అనుభవాల కోసం పెరుగుతున్న సమానంగా వినోదం అందించడంలో గ్రామీ గా ఉంది ఈ రైడ్స్ కేవలం గురించి మాత్రమే కాదు మనం వినోదం ఇలా అనుభవిస్తామో సమూలంగా మారుస్తున్నాయి సంచనాత్మక రైడ్ లతో మరిచిపోలేని జ్ఞాపకాలను సొంతం చేసుకుంటారని అన్నారు.

# అలుపెరుగనిపోరాట యోధుడికి.. ఘన నివాళి!!.




**శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.**

**పటాన్ చెరువు సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్):** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఏం డీ ఆర్ -ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఆయనకు నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే అక్కడే నిర్వహించిన అన్నదానం లో పాల్గోన్నారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ తొలి, మలి తొలిదశ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చాలా విశిష్టమైనదన్నారు. స్వరాష్ట్ర కల సాకారం కావడంలో బాపూజీ కృషి చాలా గొప్పదన్నారు. ఆయన స్ఫూర్తితోనే భవిష్యత్తులో తాము ప్రజల పక్షాన నిలిచి వారికి మెరుగైన సేవలు అందేలా పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నేతలు రమేష్ , వంగరి అశోక్ , రాములు , రాజు , స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు.

# వరద బాధితులకు న్యాయం చేయాలి ఎమ్మార్వోకి వినతిపత్రం



**కోదాడ: సెప్టెంబర్ 27 (డైలీ రిపోర్ట్):** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి, కిష్టాపురం, గొండ్రియల, కొత్త గూడెం,గ్రామాల నందు పాలేరు వాగు ఉధృతంగా మారడంతో వరద కుటుంబాలకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు సర్వే చేసి పేర్లు రాసుకొని వెళ్లిన లబ్ధిదారుల లిస్టులో బాధితుల పేర్లు లేకపోవడం బాధాకరమని అన్నారు. వరద బాధితుల విషయంలో రాజకీయాలకు అతీతంగా నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సింది పోయి బాధితులకు అన్యాయం చేసే విధంగా కొంతమంది రాజకీయాలు వ్యూహాన్ని అధికారులపై రుద్దడం విడ్డూరంగా ఉందని అన్నారు. బాధితులకు అండగా బిఆర్ఎస్ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్ సైదిరెడ్డి అక్బర్ శివా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం, పంచాయితీ లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

## పిల్లలతో కలిసి కింద కూర్చుని భోజనం చేసిన రాజర్షిషా...



**న్యూస్ డెస్క్/ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (డైలీ రిపోర్ట్) :** ఓ సాధారణ వ్యక్తి ల నేలపై కూర్చుని పిల్లలతో కలిసి భోజనం చేశారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లోని స్టాక్ రిజిస్టర్లు, ఇతరాత్ర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర వాటిపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం లో భాగంగా కలెక్టర్ స్వయంగా నేలపై కూర్చుని పిల్లలతో కలిసి భోజనం చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అనంతరం ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రై డే డ్రై డే సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా ఆంకోలి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని, ఇంటి పరిసరాల్లో ఉన్న కుండీలు, డ్రమ్ములు, వాడుకలో లేని వస్తువులలో ఉండే నీటి నిల్వ వల్ల దోమలు, ఈగలు చేరి అనారోగ్యానికి గురిచేస్తాయని, అటువంటి వాటిలో నీటిని తొలగించాలని ఆన్నారు.అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయం సందర్శించి ఫైనల్ ఓటరు జాబితా ను పరిశీలించి, అంగన్వాడి కేంద్రం లో చిన్నారులతో భోజనం చేశారు.అటు స్వచ్ఛత హీ సేవా లో భాగంగా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటి ఆసుపత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పద్మభూషణ్, డిఆర్డీఓ సాయన్న, డి.ఎల్.పి.ఓ ఫణీంద్ర, ఎంపిడిఓ నాగేశ్వర్ రెడ్డి, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

# గీతం యూనివర్సిటీలో విషాదం

## హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య



**పటాన్ చెరు రూరల్, సెప్టెంబర్ 27:** పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గీతం యూనివర్సిటీలో విషాదం చోటుచేసుకుంది. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. తోటి విద్యార్థులు, పటాన్ చెరు పోలీసులు అందించిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాకు చెందిన నాగల్లి వర్ష (19) గీతం యూనివర్సిటీ బాలికల హాస్టల్ లో ఉంటూ అదే కళాశాలలో బీటెక్ సీఎస్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకే కాలేజీకి వచ్చిన వర్ష 10 గంటల సమయంలో తిరిగి హాస్టల్ కు చేరుకుంది. అనంతరం మరో పర్యాయం కాలేజీకి వెళ్లి మళ్లీ హాస్టల్ కి చేరుకుని తన గదిలో ఫ్యానుకు బెడ్ షీట్ తో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హాస్టల్ కి వచ్చిన రూమ్మేట్స్ జరిగిన సంఘటనలు చూసి భయపడి యూనివర్సిటీ యజమాన్యానికి విషయం చెప్పడంతో వారు పటాన్ చెరు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పటాన్చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి సంఘటనా స్థలంలో పూర్తి వివరాలు సేకరించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాతనే ఆత్మహత్యకు గల కారణాలు తెలుస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా వర్ష మొదటినుంచి మూడీ గానే ఉంటుందని స్నేహితులతో కలుపుగోలుగా ఉండదని ఆమె స్నేహితులు తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి మొకిలా ఏఎస్ఐ పద్మ



**శంకర్పల్లి సెప్టెంబర్ 27: (డైలీ రిపోర్ట్):**విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మొకిలా ఏఎస్ఐ పద్మఅన్నారు, శుక్రవారం శంకర్పల్లి మండలంలోని మోకిలా మాస్టర్ మైండ్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు, అలాగే విద్యార్థులు చెడు వ్యాసనులకు దూరంగా ఉండి తల్లిదండ్రులు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి పేరు నిలబెట్టాలని కోరారు, ముఖ్యంగా ఆడపిల్లలు ఆకతాయిలు వేధిస్తే,మరియు సైబర్ నేరాలకు1098,1930 నంబర్లకు కాల్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్



**మందమర్రి సెప్టెంబర్ 27(డైలీ రిపోర్ట్):** మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ అన్నారు. జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో నిర్వహించిన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో అర్హులైన 10,729 మహిళకు గ్యాస్ రాయితీ ధృవపత్రాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1,12 వార్డులలో 14 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 60 వేల కోట్ల రాష్ట్ర అప్పులను ఏడు లక్షల కోట్లకు పెంచిందని విమర్శించారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు క్యాతన పల్లి రైల్వే గేట్ తో ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు ఆర్ఓబి వంతెనను మంజూరు చేయించానని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్ఓబి పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు సత్వరమే ఆర్ఓబి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తుందని, ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 300 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీలో లింక్ చేయని వారికి గ్యాస్ రాయితీ ఇవ్వడం లేదని, అందులో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. కేంద్రం పెట్రోలియం శాఖ మంత్రిని ఇటీవల రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి, సమస్యను వివరించామని, త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుందని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యే గెలిచిన అనంతరం క్యాతన పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 6.80 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలోని వార్డులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఒక్కొక్కటిగా రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఒక లక్ష రూపాయలను ఐదు దఫాలుగా రుణమాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను ఒకేసారి రుణమాఫీ చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లును కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ సతీష్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707